# తెలంగాణలో ఆదర్శవంతమైన పరిపాలన

**• కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి • దేవరయాంజాల్‌లో రూ.1.86 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**


దేవరయాంజాల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి


కీసరలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట/కీసర, అక్టోబర్ 2: బీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తున్నదని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ శివశివాని మల్లన్న కాలనీలో సోమవారం రూ. కోటి 86 లక్షలతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. చిన్నారులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పల్లెలు, పట్టణాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. దేశంలోని ఏ రాష్ట్రం, ఏ ప్రభుత్వం చేపట్టని కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్న తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. కొత్త మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.

**మురహార్‌పల్లిలో గ్రామపంచాయతీ, మహిళా భవనాల ప్రారంభం**

అనంతరం మురహార్‌పల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, మహిళా భవనం, సీసీ కెమెరాలను మంతి ప్రారంభించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణి వీరారెడ్డి, కమిషనర్ జేతూరామ్‌నాయక్, కౌన్సిలర్లు యాదమ్మానర్సింగ్‌రావు, ఉమాశ్రీనివాస్‌ముదిరాజ్, రాజ్‌కుమార్‌యాదవ్, నర్సింగ్‌రావుగౌడ్,సురేశ్, నర్సింగ్, కోఆప్షన్ సభ్యుడు షఫిఉల్లాబేగ్, బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నోముల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌యాదవ్, యాదగిరి, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ సునీతలక్ష్మీ, సర్పంచ్ భాస్కర్, ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బోజేశ్వర్‌రావు, గోల్డ్ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కీసరలో రూ. 70లక్షలతో యూజీడీ పనులకు మంత్రి శంకుస్థాపన**

గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. కీసర మండలకేంద్రంలోని ది పెంతో కిస్టల్ చర్చ వద్ద రూ.70లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సోమవారం మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాజకీయలకతీతంగా, మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు, అన్ని మతాల అభ్యున్నతికి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రభుత్వ పరంగానే కాకుండా తన ట్రస్టు ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**రుద్ర క్రికెట్ అకాడమీ ప్రారంభం**

కీసరలో రుద్ర క్రికెట్ అకాడమీని మంత్రి ప్రారంభించారు. క్రీడకారులతో మాట్లాడి తగు సూచనలు జేశారు. కార్యక్రమంలో కీసర సర్పంచ్ మాధురీవెంకటేశ్, ఎంపీటీసీ నారాయణశర్మ, ఉప సర్పంచ్ లక్ష్మణ్‌శర్మ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జాలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్ ముదిరాజ్, శ్రావన్‌కుమార్, శశికాంత్, జంగయ్యాయాదవ్, గుర్రం మల్లారెడ్డి, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ, అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుతున్న సీఎం కేసీఆర్

**• మంత్రి చామకూర మల్లారెడ్డి • గుండ్లపోచంపల్లిలో గాంధీజీ విగ్రహావిష్కరణ • అంతటా.. గాంధీజీ జయంతి**

మేడ్చల్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను సీఎం కేసీఆర్ నేరవేర్చుతున్నారని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన ఎత్తైన మహాత్మాగాంధీ విగ్రహాన్ని మంత్రి మల్లారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మద్దుల లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే దేశంలో అభివృద్ధి చెందుతుందని గాంధీ చెప్పినట్టు కేసీఆర్ పల్లెల అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా నిరుపేదలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. గాంధీ జయంతి రోజున ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. పాలకవర్గాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం శిల్పి సత్యనారాయణను మంత్రి మల్లారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రజితారాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజావిజయానందారెడ్డి, మార్కెట్ చైర్మన్ భాస్కర్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పీర్జాదిగూడలో..**

పీర్జాదిగూడ : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, అధికారులు, కార్పొరేటర్లతో కలిసి గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ ఇస్తావత్ నమ్య, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.


బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు


**గోధుమకుంటలో గాంధీజీ విగ్రహావిష్కరణ**

కీసర : మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని గోధుమకుంటలో పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. విగ్రహ దాత, స్థానిక పంచాయతీ సభ్యుడు సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డిని సర్పంచ్ అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి, ఎంపీటీసీ కిరణ్‌జ్యోతి, పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.


గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి


పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు


గోధుమకుంటలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ మహేందర్‌రెడ్డి


మేడ్చల్ మున్సిపాలిటీలో గాంధీకి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దీపికానర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ రమేశ్, కౌన్సిలరు, సిబ్బంది

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ


కిష్టమ్మ కుటుంబసభ్యులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి

శామీర్‌పేట, అక్టోబర్ 2 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పరిపాలన సాగిస్తున్నారని రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన ఎనమైన కిష్టమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నది. దాంతో సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆమెకు రూ. 42,500 మంజూరయ్యాయి. ఆ చెక్కును సోమవారం కృష్ణారెడ్డి బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో విఠల్‌రావు, ఇమ్రాన్, పెద్దురి శ్రీనివాస్, బొమ్మర్ల మల్లేశ్, రాజు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కొర్రెముల గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 3: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొర్రెములు సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ తెలిపారు. మండలంలోని కొర్రెముల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం గ్రామ సభ జరిగింది. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నిటినీ విడుతల వారీగా పరిష్కరిస్తున్నట్లు సర్పంచ్ చెప్పారు. అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యదర్శి కవిత, ఎంపీటీసీ బొడ్డు వినోద, పంచాయతీ సభ్యులు అంజనేయులు, దుర్గరాజుగౌడ్,భాస్కర్, స్వామి, బాబు, నాయకులు నాగేశ్, మన్యం, ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో పోచమ్మ ఆలయ నిర్మాణం



అలియాబాద్ గ్రామ తాండెబస్తీలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి రూ.2 లక్షలు సొంతంగా అందజేశారు. సర్పంచ్ గుర్క కుమార్‌యాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు కంటం కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ రమేశ్, గ్రామస్తులు తాండె కుమార్, యాదయ్య, మైసయ్య, మోషా, స్వామి సోమవారం ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

– శామీర్‌పేట, అక్టోబర్ 2

## కీసరగుట్టలో స్వామివారికి పూజలు

కీసర, అక్టోబర్ 2: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామివారికి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శివుడికి ఇష్టమైన రోజు కావడంతో శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వామివారికి వేదపండితులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గావించారు. భక్తులు కాశీ విశ్వేశ్వరాలయం, లక్ష్మీనర్సింహస్వామి ఆలయం, నాగదేవతలను దర్శించుకున్నారు. శివలింగాలకు పాలు, తేనేలతో అభిషేకాలు చేశారు.

## ఆర్థిక సాయం

కీసర, అక్టోబర్ 2 : కీసరగుట్టలో సోమవారం అముదాల లక్ష్మమ్మ మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ కీసర మండల సీనియర్ నేత నాయకపు వెంకటేశ్ ముదిరాజ్ సోమవారం మృతురాలి భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. అంతక్రియల కోసం రూ. 10 వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీసర ప్రజలకు తన సహాయసహకారాలు అందిస్తానన్నారు. గుర్రం మల్లారెడ్డి, అల్లాదుర్గం ఆంజనేయులు పాల్గొన్నారు.